RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :21 | సోమవారం 20 అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం

సదర్ సరదాలో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి నిధులు ఇస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ కా సదర్ ..యాదవుల ఖదర్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులీకుతుబ్‌షాల కాలం నుంచి యాదవులపై నమ్మకం, విశ్వాసం ఉందని, యాదవులకు నమ్మిన వారికోసం ఏదైనా చేసే తెగువ ఉందని చెప్పారు.

**హైదరాబాద్:** యాదవులకు రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పిస్తామని... హైదరాబాద్ కా సదర్ ..యాదవుల ఖదర్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులీకుతుబ్‌షాల కాలం నుంచి యాదవులపై నమ్మకం, విశ్వాసం ఉందని, యాదవులకు నమ్మిన వారికోసం ఏదైనా చేసే తెగువ ఉందని చెప్పారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఆధ్వర్యంలో సదర్ వేడుకలను ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు హాజరయ్యారు. ముందుగా, శ్రీకృష్ణ మిగతా 2లో




# మిగిలిన మావోయిస్టులంతా దక్షిణ బస్తర్‌లోనే..?

- అగ్రనేతలతోపాటు తెలంగాణ కమిటీ అక్కడే..
- తాజాగా అటువైపు దృష్టిసారించిన కేంద్ర బలగాలు
- పస్తుతం ప్రాణాలతో ఉంటే చాలనుకునే పరిస్థితి

బస్తర్ జిల్లా కేంద్ర స్థానమైన జగదల్‌పుర్‌కు దక్షిణాన ఉన్న బాకావండ్, లోహండిగూడ, తోకపాల్, దర్భ, సుక్మా, బీజాపుర్ ప్రాంత అడవుల్లో ప్రస్తుతం తలదాచుకున్నట్లు నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి.

## నిరుపేద విచారణ ఖైదీల బెయిలుకు పూచీకత్తు సొమ్మును ప్రభుత్వాలే చెల్లించాలి




ప్రతి జిల్లాలో సాధికార కమిటీని ఏర్పాటు చేయాలి. జిల్లా కలెక్టరు లేదా జిల్లా మేజిస్ట్రేటు నామినీ, డీఎల్ఎస్ఏ, ఎస్పీ, సంబంధిత జైలు సూపరింటెండెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్, సంబంధిత జైలు ఇన్‌ఛార్జి జడ్జి ఇందులో సభ్యులుగా ఉంటారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఈ కమిటీ సమావేశాలను నిర్వహిస్తారు.




# గాజా యుద్ధం మొదటికి!

- రఫాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
- ఖాన్ యూనిస్‌పై బాంబుల వర్షం
- 19 మంది పాలస్తీనియన్ల మృతి
- మానవతా సాయమూ నిలిపివేత!
- కాల్పుల విరమణ ఒప్పందంపై నీలినీడలు

# ఇండియా కూటమిలో చీలికలు!

2లో బిహార్ సంగ్రామంలో మలుపు

10 స్థానాల్లో విపక్ష పార్టీల మధ్యే పోరు

ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ అమీతుమీ!






# కమీషన్ల కోసం మంత్రుల కొట్లాట

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ పనితీరుకు పరీక్ష
- సొంత భూముల కోసమే ఫ్యూచర్ సిటీపై సీఎం ఖర్చు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: కాంట్రాక్టులు, బిల్లులు మొదలుకొని అన్ని పనుల్లో కమీషన్ల కోసమే మంత్రులు కొట్లాడు కుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు వచ్చినా సమాధానం చెప్పాల్సిన మంత్రులు, ముఖ్యమంత్రి దాట వేత ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ఎయిర్ పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్ వే రద్దు చేసి హైదరాబాద్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు నీళ్లు చల్లిందన్నారు. ఫ్యూచర్ సిటీలో ఉన్న తన సొంత భూముల కోసం సీఎం రేవంత్ ప్రజల సొమ్మును అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, జూబ్లీహిల్స్ నేత అంజిబాబుతోపాటు వివిధ పార్టీల నాయకులు ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కసరత్తు చేయకుండానే బీసీ రిజర్వేషన్లు'ఎలాంటి కసరత్తు చేయకుండానే రిజర్వేషన్ల పెంపు పేరిట కాంగ్రెస్ బీసీలను మోసం చేసింది. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే గల్లీలో దొంగ పోరాటాలు చేయకుండా ఢిల్లీలో తమ అధిష్టానాలపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేలా చూడాలి.

ఢిల్లీలో జరిగే ప్రయత్నాలకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పనితీరుకు పరీక్ష. ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేసిన కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్‌లో ఓటర్లు బుద్ధి చెప్పాలి'అని కేటీఆర్ పిలుపునిచ్చారు.




## సెలవు

దీపావళి పర్వదినం సందర్భంగా మనసాక్షి కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.




# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోవాలి

తెలంగాణకు చెందిన పలువురు నేతలు మావోయిస్టులతో సంప్రదింపులు చేస్తున్నారన్న వార్తల నేపథ్యంలో బండి సంజయ్ ఆదివారం 'ఎక్స్'లో ఈ మేరకు పోస్టు చేశారు.



## మిగిలిన మావోయిస్టులంతా దక్షిణ బస్తర్‌లోనే..?

హైదరాబాద్: ఓ వైపు ఎన్‌కౌంటర్లు.. మరోవైపు లొంగుబాట్లతో మావోయిస్టు పార్టీ ఉనికి రోజురోజుకూ పరిమితమైపోతోంది. ఒకప్పుడు దండకారణ్యంలో జనతన సర్కార్ పేరిట సమాంతర పాలన సాగించిన మావోయిస్టులు.. ప్రస్తుతం ప్రాణాలతో ఉంటే చాలనుకునే పరిస్థితి నెలకొంది. పార్టీలో నంబర్–2 స్థానంలో కొనసాగిన పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు, దాడుల వ్యూహకర్త ఆశన్న లొంగుబాటుతో పార్టీకి తీవ్రనష్టం వాటిల్లింది. వారిద్దరూ ఆయుధాలతో సహా దాదాపు 280 మంది కేడర్‌ను తమ వెంట తీసుకురావడంతో దండకారణ్యంలో పలు ప్రాంతాలు ఖాళీ అయినట్లైంది. ఛత్తీస్‌గఢ్–మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలోని కేడర్ మల్లోజుల వెంట వెళ్లగా.. ఉత్తర బస్తర్‌లోని కేడర్ దాదాపుగా ఆశన్నతో కలిసి నడిచింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మావోయిస్టుల ఉనికి కేవలం దక్షిణ బస్తర్ ప్రాంతానికే పరిమితమైంది. బస్తర్ జిల్లా కేంద్ర స్థానమైన జగదల్‌పుర్‌కు దక్షిణాన ఉన్న బాకావండ్, లోహండిగూడ, తోకపాల్, దర్భ, సుక్మా, బీజాపుర్ ప్రాంత అడవుల్లో ప్రస్తుతం తలదాచుకున్నట్లు నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. తెలంగాణను ఆనుకొని ఉన్న కర్రెగుట్టలను స్థావరంగా చేసుకొని ఉంటారని భావిస్తూ అటువైపే దృష్టిసారించినట్లు కనిపిస్తోంది. 'ఛత్తీస్‌గఢ్‌లో ఒకప్పుడు మావోయిస్టులకు బేస్‌గా ఉన్న అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్ ఇప్పుడు నక్సల్‌రహితమైపోయాయి. దక్షిణ బస్తర్‌లో మాత్రమే వారి ఉనికి ఉంది. త్వరలోనే అక్కడా తుడిచిపెట్టేస్తాం..' అని రెండు రోజుల క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా ప్రకటించారు.

ప్రస్తుతం మావోయిస్టు పార్టీకి అగ్రనేత తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ, మాజీ సుప్రీం ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు ఎలియాస్ గణపతి పెద్దదిక్కుగా మిగిలారు. పీపుల్స్‌వార్‌తో కలిసి మావోయిస్టు పార్టీ అవతరించినప్పటి నుంచి కేంద్ర కమిటీలో కొనసాగుతున్న మరో కీలకనేత మిసిర్‌బెస్రా ఎలియాస్ సునిర్మాల్ ఝార?ండ్ గిరిధ్ ప్రాంతానికే పరిమితమైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీఏ) కార్యకలాపాల్లో సిద్ధహస్తుడిగా ముద్రపడిన మడావి హిడ్మా నేతృత్వంలోనే దేవ్‌జీ, గణపతిలాంటి అగ్రనేతలు దక్షిణ బస్తర్‌లో ఆశ్రయం పొందుతున్నారని నిఘావర్గాల అనుమానం. తెలంగాణ కమిటీకి మార్గనిర్దేశం చేస్తున్న కేంద్ర కమిటీ మరో సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు ఎలియాస్ చంద్రన్నతోపాటు తెలంగాణ కమిటీ సభ్యులు బడే దామోదర్ ఎలియాస్ చొక్కారావు, కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్, కంకణాల రాజిరెడ్డి ఎలియాస్ వెంకటేశ్ తదితరులు తమ కేడర్‌లతో అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు భావిస్తున్నారు.

హిడ్మా నేతృత్వం వహిస్తున్న పీఎల్‌జీఏ బెటాలియన్‌తోపాటు తెలంగాణ కమిటీకి చెందిన సుమారు 60 మంది కలిపి మొత్తం 500 మంది వరకు సాయుధులు దక్షిణ బస్తర్‌లో ఉన్నారనేది నిఘావర్గాల అంచనా.

## యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం



భగవానుడికి, దున్నపో తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను యాదవ ప్రతినిధులు ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తాన న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో యాదవుల పాత్ర అత్యంత కీలకమైందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత యాదవులకు సముచిత స్థా నం లభించిందన్నారు.సదర్ సందర్భంగా ఏర్పాటు చేసిన డప్పుడోలు.. కోలాటం.. బోనాలు, కళారూపాలు ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా జంటనగరాల నుంచి యాదవులు వారి దున్నపోతులను అందంగా అలంకరించి వాటితో చేయి ంచిన విన్యాసాలు అలరించాయి. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డుతుండగా పాత పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# గాజా యుద్ధం మొదటికి!



టెల్ అవీవ్: ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసి వారం రోజులైనా కాలేదు.. అప్పుడే ఒప్పందంపై నీలినీడలు ముసురుకున్నాయి. కాల్పుల విరమణను మీరు ఉల్లంఘిస్తున్నారంటే కాదు మీరంటూ హమాస్, ఇజ్రాయెల్ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. హమాస్ మిలిటెంట్లు తమ సైనికులపై కాల్పులు జరిపారని పేర్కొంటూ ఇజ్రాయెల్ ఆదివారం దక్షిణ గాజాలోని రఫా నగరంపై వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఖాన్ యూనిస్‌పైనా బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 19 మంది పాలస్తీనియన్లు మృతి చెందారని స్థానిక ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ అంతటితో ఆగలేదు. గాజాలోకి ప్రవేశిస్తున్న మానవతా సాయాన్ని కూడా నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా దూకుడుగా వ్యవహరిస్తున్నారు.. కాల్పుల విరమణ ఉల్లంఘనలకు హమాస్ పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని సైన్యాధికారులను ఆదేశించారు. అయితే రఫా ఘర్షణలకు తమకు సంబంధం లేదని హమాస్ ప్రకటించింది. ఆ నగరంలో ఏం జరుగుతోందో కూడా తెలియదని పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పక్కదోవ పట్టించేందుకు గాజాలోని పౌరులపై దాడులు చేసేందుకు తాము ప్రణాళికలు రచిస్తున్నామంటూ అమెరికా విదేశాంగ శాఖ చేసిన ప్రకటనను కూడా హమాస్ తప్పుబట్టింది. ఇది ఇజ్రాయెల్ చేస్తున్న ప్రచారం మాత్రమేనని పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో ఇద్దరు బందీల మృతదేహాలను శనివారం హమాస్ అప్పగించింది. ఇంకా 16 భౌతికకాయాలను ఇజ్రాయెల్‌కు అప్పగించాల్సి ఉంది. హమాస్ చెరలో మృతి చెందిన నేపాల్‌వాసి బిపిన్ జోషికి బెన్ గురియన్ విమానాశ్రయంలో ఇజ్రాయెల్ వీడ్కోలు పలికింది. ఆ యువకుడి మృతదేహాన్ని ఆదివారం నేపాల్‌కు తరలించారు. నేపాల్‌లో వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న జోషి.. అంతర్జాతీయ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఇజ్రాయెల్‌కు వచ్చారు. 2023 అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన సమయంలో బాంబు షెల్టర్‌లో దాక్కొన్న జోషిని హమాస్ బంధించి గాజాకు తీసుకెళ్లింది. తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత జోషి మృతదేహాన్ని ఇజ్రాయెల్‌కు హమాస్ అప్పగించింది.

# ఇండియా కూటమిలో చీలికలు!



బిహార్: ఎన్నికల సంగ్రామంలో ఓ అనూహ్య మలుపు చోటుచేసుకుంది. విపక్ష ఇండియా కూటమి 'మహాగఠ్‌బంధన్'లో చీలిక ఏర్పడింది. సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం కుదరక 10 సీట్లలో కూటమి ఐక్యతను పక్కనపెట్టి, తమ అభ్యర్థులను ఆయా పార్టీలు రంగంలోకి దింపాయి. నాలుగు చోట్ల ఆర్జేడీని కాంగ్రెస్ ఢీకొంటోంది. మరో నాలుగు చోట్ల సీపీఐకి పోటీగా అభ్యర్థులను కాంగ్రెస్ బరిలోకి దింపింది. రెండుచోట్ల ఆర్జేడీతో వీఐపీ తలపడుతోంది. తొలివిడత పోలింగు జరగనున్న 121 స్థానాల్లో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగియనుంది. దీంతో కూటమి పార్టీలు తమలో తాము పోటీపడతాయా, సయోధ్య కుదుర్చుకుని ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది. కహల్గావ్, లాల్‌గంజ్, వార్సలిగంజ్, వైశాలీ స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ అభ్యర్థులు తలపడుతున్నారు. బచ్వారా, రాజపకడ్రా, బిహార్ షరీఫ్, సమస్థిపుర్‌లోని రోసెరా స్థానాల్లో సీపీఐ–కాంగ్రెస్ తలపడుతున్నాయి. వీఐపీ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నీ తన తమ్ముడు సంతోష్ సాహ్నీని దర్భంగా జిల్లా గౌడ బౌరం స్థానంలో బరిలోకి దింపారు. ఆర్జేడీ ఇక్కడి నుంచి బరిలో దూకింది. తారాపుర్‌లోనూ ఈ రెండు పార్టీలు పోటీ చేస్తున్నాయి. సయోధ్య కుదుర్చుకుని 2024 లోక్‌సభ ఎన్నికల తరహాలో ఐక్యతను చాటుకుంటాయా? స్నేహపూర్వక పోటీ అనే ముసుగును తొడిగి వదిలేస్తాయా? అనేది వేచిచూడాలి. అధికార ఎన్డీయే కూటమి సీట్ల సర్దుబాటులో విజయం సాధించినా ఆరు పార్టీలతో కూడిన ఇండియా కూటమిని ఇబ్బందులు వెంటాడుతుండటంతో సీట్ల పంపకాలపై అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. తొలివిడత పోలింగ్ జరిగే 121 స్థానాల్లో 125 మంది అభ్యర్థులను విపక్ష కూటమి బరిలోకి దింపడం గమనార్హం. ఇండియా కూటమికి పెద్దదిక్కు ఆర్జేడీ పార్టీ. అభ్యర్థుల జాబితాను విడుదల చేయకుండా, నేరుగా వారితో నామినేషన్లు వేయించింది. కూటమిలోని పార్టీల మధ్య సమన్వయ లోపానికి ఇది నిదర్శనం. రెండో విడత పోలింగ్ జరగనున్న స్థానాల్లోనూ వీలైనన్ని ఎక్కువచోట్ల అభ్యర్థులను ఆర్జేడీ బరిలోకి దింపనుంది. ఆర్జేడీనేత తేజస్వి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య దూరం పెరిగినందువల్లే ఇలా జరుగుతున్నట్లు పరిశీలకులు అంటున్నారు. ఎన్నికల్లో ఒంటరి పోరుకు ఝార?ండ్ ముక్తి మోర్చా సిద్ధపడింది.

# తప్పులకు తావివ్వొద్దు




హైదరాబాద్: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని... అందులో భాగంగానే లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భూమి కొలతలు– భూదస్త్రాల నిర్వహణశాఖ పరిధిలో కొత్తగా నియమించిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. "దేశంలోనే ఏ రాష్ట్రానికి లేని గొప్ప చరిత్ర తెలంగాణకు ఉంది. రాజులు రాజ్యాల కోసం యుద్ధాలు చేసింది భూమిపై ఆధిపత్యానికే. ఆనాడు 'జల్ జమీన్ జంగిల్' నినాదంతో కుమురం భీం పోరాడింది భూమి కోసమే. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ, వరంగల్ జిల్లాల్లో ఎర్రజెండా ఎగిరింది. భూమి కోసం... భుక్తి కోసం... విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఎగిసింది. చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చింది. భూమిపై ఆధిపత్యం పెరిగిన ప్రతిసారీ తిరుగుబాటు వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. భవిష్యత్‌లో భూ యాజమాన్య హక్కులు, సరిహద్దులను నిర్ణయించే అధికారాన్ని ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ల చేతుల్లో పెట్టబోతోంది. తప్పులకు తావిస్తే మీతో పాటు ప్రభుత్వంపై భూ యజమానులు తిరుగుబాటు చేసే అవకాశం ఉంది.భారాస ఓటమికి ధరణియే కారణం

గత ప్రభుత్వంలో రెవెన్యూ చట్టాన్ని అడ్డంగా పెట్టుకుని ఆధిపత్యంతో దోచుకోవాలనుకున్న వారికి ప్రజలు బుద్ధిచెప్పారు. ధరణిని బంగాళాఖాతంలో విసిరేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఎన్నో కారణాలు ఉండొచ్చు. కానీ, భారాస ఓటమికి మాత్రం ధరణియే కారణం. ఎన్నికల సందర్భంగా సమ్మక్క–సారలమ్మ గద్దెల నుంచి సీతక్కతో కలిసి పాదయాత్ర మొదలుపెట్టాను. అధికారంలోకి వస్తే ధరణి నుంచి విముక్తి కల్పిస్తామని ఆనాడు చెప్పాను. చెప్పినట్టే ఆ భూతాన్ని వదిలించాం. ధరణి చట్టం... కొద్దిమందికి చుట్టమైంది. ఒక తహసీల్దారుపై పెట్రోలు పోసిన ఘటన, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలు లాంటివి చోటుచేసుకున్నాయి. పాత చట్టం లక్షల సమస్యలను సృష్టించింది. రైతులు అధికారుల చుట్టూ తిరిగి... ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని కల్పించింది.

వ్యవసాయాన్ని పండగ చేయాలి

రైతే రాజు.. వ్యవసాయం దండగ కాదు.. మనమంతా కలిసి పండగలా చేయాలి. లైసెన్స్‌డ్ సర్వేయర్లు కష్టపడి పనిచేయాలి. శ్రమకు తగిన ఫీజు తీసుకోండి. రాష్ట్రంలో 1.60 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంది. 140 ఏళ్ల నుంచి సర్వే చట్టం ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. గతంలో ఇందిరమ్మ రాజ్యంలో అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకొచ్చి జమీందార్లు, జాగీర్దార్ల వద్ద ఉన్న 25 లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు, ఆదివాసీల కోసం 2006లో అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చి 10 లక్షల ఎకరాలకు పట్టాలు అందజేశాం.



## నిరుపేద విచారణ ఖైదీల బెయిలుకు పూచీకత్తు సొమ్మును ప్రభుత్వాలే చెల్లించాలి

దిల్లీ: విచారణలో ఉన్న (అండర్ ట్రయల్) నిరుపేద ఖైదీల బెయిలు పూచీకత్తు సొమ్ము విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ (డీఎల్‌ఎస్‌ఏ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలే ఆ డబ్బు చెల్లించాలని స్పష్టం చేసింది. నిరుడు ఫిబ్రవరి 13న జారీ చేసిన 'ప్రామాణిక నిర్వహణ విధానం (ఎస్‌వోపీ)'ను ఈ మేరకు సవరించింది. ఈ వ్యవహారంలో అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి, అమికస్ క్యూరీగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా చేసిన సూచనలను ఆమోదిస్తూ జస్టిస్ ఎం.ఎం.సుంద్రేశ్, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మల ధర్మాసనం.. సవరించిన ఎస్‌వోపీని జారీ చేసింది. తాజా నిబంధనల ప్రకారం– విచారణలో ఉన్న పేద ఖైదీలకు పూచీకత్తు డబ్బు చెల్లించే వ్యవహారంలో..

ప్రతి జిల్లాలో సాధికార కమిటీని ఏర్పాటు చేయాలి.

జిల్లా కలెక్టరు లేదా జిల్లా మేజిస్ట్రేటు నామినీ, డీఎల్‌ఎస్‌ఏ, ఎస్పీ, సంబంధిత జైలు సూపరింటెండెంట్/డిప్యూటీ సూపరింటెండెంట్, సంబంధిత జైలు ఇన్‌ఛార్జి జడ్జి ఇందులో సభ్యులుగా ఉంటారు. డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి ఈ కమిటీ సమావేశాలను నిర్వహిస్తారు. బెయిలు మంజూరయ్యాక ఏడు రోజుల్లోపు అండర్ ట్రయల్ ఖైదీ విడుదల కాకపోతే.. జైలు అధికారులు డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శికి సమాచారం అందించాలి.

ఆ ఖైదీ పొదుపు ఖాతాలో డబ్బు లేకపోతే ఐదు రోజుల్లోగా కార్యదర్శి.. డీఎల్‌ఎస్‌ఏకు విన్నవించాలి. అనంతరం ఐదు రోజుల్లోగా సాధికార కమిటీ పూచీకత్తు సొమ్మును (రూ.50 వేల వరకు అయితే) విడుదల చేయాలి. పూచీకత్తు సొమ్ము రూ.50 వేలకు, రూ.లక్షకు మధ్య ఉంటే.. ఆయా కేసుల్లో కమిటీ తన విచక్షణను ఉపయోగించి నిధుల విడుదల నిర్ణయం తీసుకోవాలి. రూ.లక్ష కంటే ఎక్కువగా ఉంటే.. పూచీకత్తు మొత్తాన్ని తగ్గించాలని కోర్టుకు విజ్ఞప్తి చేయొచ్చు. ఈ కమిటీ ప్రతి నెలా మొదటి, మూడో సోమవారం భేటీ అవ్వాలి.

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోవాలి: సంజయ్

నూతన కార్యాలయంలో బండి సంజయ్

హైదరాబాద్: రాజకీయ రంగస్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ కొందరు రాజకీయ నేతలు మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నారని, వారు సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణకు చెందిన పలువురు నేతలు మావోయిస్టులతో సంప్రదింపులు చేస్తున్నారన్న వార్తల నేపథ్యంలో బండి సంజయ్ ఆదివారం 'ఎక్స్'లో ఈ మేరకు పోస్టు చేశారు. "ప్రధాని మోదీ ఆధ్వర్యంలో, అమిత్‌షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టుల నిర్మూలనకే పరిమితం కాలేదు. అవినీతి, నేరం, ఉగ్రవాద సంబంధాల నెట్వర్క్‌లను సైతం వెలికి తీస్తున్నాయి. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు" అని సంజయ్ ఆ పోస్టులో పేర్కొన్నారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్‌నూ గిఫ్ట్‌గా ఇవ్వొచ్చు

దిల్లీ: దేశ జాతీయ రహదారులపై అతి తక్కువ ఖర్చుతో ప్రయాణించేందుకు వీలుగా కేంద్రం తీసుకొచ్చిన ఫాస్టాగ్ వార్షిక టోల్‌పాస్‌ను మీకు నచ్చిన వారికి గిఫ్ట్‌గానూ ఇవ్వొచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనాూ×%) పేర్కొంది. దీపావళి పండగ వేళ ఈ కొత్త ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాజమార్గ ద్వారా ఈ పాస్‌ను బహూకరించొచ్చని పేర్కొంది. యాప్‌లోని యాడ్ పాస్ విభాగంలోకి వెళ్లి మీరు గిఫ్ట్‌గా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహన నంబర్, కాంటాక్ట్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటీపీ వెరిఫికేషన్ తర్వాత వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ ఓ ప్రకటనలో తెలిపింది.దేశవ్యాప్తంగా 1150 టోల్‌ప్లాజాల వద్ద టోల్ ప్లాజాల వద్ద ఈ ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుంది. ఒక్కసారి రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకుంటే ఏడాది పాటు లేదా 200 సార్లు (ఏదిముందైతే అది) టోల్‌ప్లాజాలు దాటొచ్చు. ఇది కేవలం ప్రైవేటు నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. రాజమార్గ యాప్‌లో యాక్టివేట్ చేసుకన్న రెండు గంటల్లో ఈ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15న ఈ పాస్‌ను తీసుకురాగా.. రెండు నెలల్లో 25 లక్షల మంది ఎంపిక చేసుకున్నారు. 5.67 కోట్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌హెచ్‌ఏఐ వెల్లడించింది.టోల్‌ప్లాజాల్లో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లపై ఫిర్యాదు చేసే వాహనదారుల ఫాస్టాగ్ అకౌంట్లకు రూ.1,000 బహుమతి రూపంలో జమచేస్తామని ఇటీవల ఎన్‌హెచ్‌ఏఐ ప్రకటించింది. ఈ రివార్డు అక్టోబరు 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందని స్పష్టంచేసింది. జాతీయ రహదారుల వాడకందారులు 'రాజమార్గ్ యాత్ర' యాప్‌ను ఉపయోగించి తమ యూజర్‌నేమ్, లొకేషన్, వాహన రిజిస్ట్రేషన్ నంబర్, మొబైల్ నంబర్ వంటి వివరాలతో పాటు అపరిశుభ్రంగా ఉన్న టోల్‌ప్లాజా శౌచాలయాల చిత్రాలను అప్‌లోడ్ చేయవచ్చని అధికారిక ప్రకటన తెలియజేసింది. టోల్ ప్లాజా టాయిలెట్ల అపరిశుభ్రతపై ఈ పద్ధతిలో ఫిర్యాదుచేసే అర్హత గల వాహనదారులకు రూ. 1,000 ఫాస్టాగ్ రీఛార్జి రూపంలో అందిస్తామని ప్రకటన తెలిపింది.

# శ్రీ అన్నపూర్ణా దేవి,నంది ధ్వజస్తంభ పున ప్రతిష్ఠ, కరపత్రాలు ఆవిష్కరణ

**జగిత్యాల అక్టోబర్ 19,మన సాక్షి :**



జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి శనివారం తేదీ 1 నవంబర్ 2025 కార్తీక శుద్ధ త్రయోదశి నుండి సోమవారం 3 తేదీ వరకు జరిగే ప్రతిష్ఠ కార్యక్రమం,శ్రీ అన్నపూర్ణాదేవి శ్రీ నందీ ధ్వజస్తంభ పున ప్రతిష్ఠ, రాత్రి కార్తీక దీపోత్సవం,త్రయాహ్నిక 108 జంటలచే లక్ష బిల్వార్చన సామూహిక శ్రీ ఉమామహేశ్వర వ్రత మహోత్సవ కార్యక్రమం ఆహ్వానం కరపత్రాన్ని ఆవిష్కరించిన శ్రీమాన్ నంబి వేణుగోపాల చారి కౌశిక, ఆలయ అర్చకులు గుంటిమఠం జగదీశ్వర్,ఈ సందర్భంగా శ్రీమన్ వేణుగోపాల చారి కౌశిక మాట్లాడుతూ జగిత్యాల సమీపమున కొండపై పూర్వకాలమున మునులు అనితర భక్తితో పరమేశ్వరుని అర్చించి ఘోరమైన తపస్సు చేసి మహాదేవుని ప్రసన్నము చేసికొని శివలింగమును ప్రతిష్ఠించిరి. నాటి నుండి శ్రీ గుట్టరాజరాజేశ్వరుడు తనను నమ్మిన వారికి కొంగు బంగారమై ఇలవేలుపై పూజలందుకొంటున్నాడు. శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి అతి పురాతనమైన దేవాలయంలో ప్రతిష్ఠ కార్యక్రమం జరుగును.

భగవత్ బంధువులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు, ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి పరమ పూజ్యులు శ్రీమద్ గనలింగ చరపట్ట అధ్యక్షులు 108 షట్ స్థల బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారి సమక్షంలో ప్రతిష్ఠ ప్రత్యేక పూజా కార్యక్రమంలో జరుగునని వారు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనువంశీయ ధర్మకర్తలు నరేందుల అమర్, పల్లెర్ల శంకర్రావు , కొత్తపెల్లి శ్రీనివాస్ వూటూరి శ్రీలత లక్ష్మీనరసింహారావు వూటూరి భాస్కర్, ప్రసాద్ , వేణుగోపాల్ , పాంపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు

**మేడ్చల్,అక్టోబర్ 19,మన సాక్షి:**




దీపావళి పర్వదిన సందర్భంగా యాప్రాల్ డివిజన్‌లో లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పటాకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక ప్రజలతో కలిసి దీపావళి సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలైన నెక్స్ట్‌జెన్ జీఎస్టీ సంస్కరణలు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించాయని, ఈ దీపావళి సంబరాలను మరింత ప్రకాశవంతం చేశాయని అన్నారు. "స్వదేశీ ఉత్పత్తుల కొనుగోలు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, స్థానిక వ్యాపారులు, కళాకారులకు మద్దతు ఇవ్వాలని" ఆయన పిలుపునిచ్చారు. లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా స్వదేశీ ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేసిందని ఆయన ప్రశంసించారు. లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజలకు సామాజిక సేవలను అందించడంలో ముందంజలో ఉన్నాయని, ఈ దీపావళి కార్యక్రమం ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యతను పంచేందుకు ట్రస్ట్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, దీపావళి సందర్భంగా స్వదేశీ ఉత్పత్తుల పట్ల అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఆదిత్య, ధనలక్ష్మి, ఆర్.కె. శ్రీనివాస్, భాను ప్రకాష్, గోపు రమణ రెడ్డి, రమేష్ యాదవ్, పార్వతాలు, బీజేపీ జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

**ఊర్కొండ, అక్టోబర్ 19,మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఎండీ సోయల్ అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ అకాడమీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు.వచ్చే నెల 4 ఉత్తర ప్రదేశ్ లో జరిగే షూటింగ్ బాల్ జాతీయస్థాయిలో ఎంపికయ్యాడు.

# వైఎస్ఆర్ కాలోనిలో రోడ్లు,డ్రైనేజీ లేక ఇబ్బందులు

**బీర్కూరు,అక్టోబర్ 19, మన సాక్షి:**



కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని కొన్ని సంవత్సరాల క్రితం నుండి వైఎస్ఆర్ కాలనీ పరిస్థితి మరింత దారుణంగా దిగజారి పోయింది.సరింగా రోడ్లు లేక డ్రైనేజీ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఆవరణలో చెట్ల పదాలు దట్టమైన అడవిలో మారిపోతున్నాయి. దానివల్ల విష పురుగులు పాములు విచ్చలవిడిగా తిరగడం మొదలుపెట్టాయి బయట చుట్టుపక్కల తిరగడం బాగా కష్టమవుతుందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. అంతే కాకుండా ఈ మధ్యలో ఇందిరమ్మ ఇల్లులు కట్టుకునే వాళ్లకు రోడ్లు సరింగా లేకపోవడం వాళ్లు ఇల్లు కట్టడానికి అవసరమయ్యే సామాగ్రిని తేవడానికి బాగా కష్టమవుతుందని ప్రజలు చెప్తున్నారు. తమ సమస్యలను ఎన్ని సార్లు నాయకులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కాలోని వాసులు గ్రామపంచాయతీ వర్గంతో కోరుతున్నారు.

# లిఖిత ఎంబీబీఎస్ లో సీట్ సాధించటం హర్షనీయం

**ఖమ్మం,జిల్లా అక్టోబర్ 19, మన సాక్షి:**



ఎంబీబీఎస్ లో సీట్ సాధించిన లిఖితను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు లిఖిత ఒక గొప్ప పేరుగాంచిన డాక్టర్ కావాలని ఆకాంక్ష ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యుడు మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండల పరిధిలోని కాంపల్లి గ్రామ గ్రామీణ వైద్యుడు మేకల శంకర్ కుమార్తె చిరంజీవి లిఖిత ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన సందర్భంగా ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిన్నారి లిఖిత కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల పల్లెలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఎంబిబిఎస్ లో సీట్ సాధించటం హర్షించదగ్గ విషయం అన్నారు. కుమారి లిఖిత భవిష్యత్తులో మరెన్నో గొప్ప చదువులు చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే కూతురిని అహర్నిశలు శ్రమించి చదివించిన తల్లిదండ్రుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు. నారపోగు సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు గోల్కొండ వీరన్న,కురవి మండల అధ్యక్షులు పొన్నెబోయిన సురేందర్, మండల నాయకులు కొత్తూరు యాకుబ్,నల్లెల్ల శ్రీనివాస్ వెంకటేశ్వర్లు,మల్లేష్, ప్రశాంతి మధు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జగిత్యాల,అక్టోబర్ 19,మన సాక్షి:**

కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్, కోరుట్ల,మెట్ పల్లి పట్టణాల్లో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్నను తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్,కోరుట్ల, మెట్ పల్లి మార్కెట్ యార్డులలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కావున రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన ధరకు ధాన్యాన్ని విక్రయించుకొని లాభాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ల చేర్మెన్ లు. వైస్ చేర్మెన్ లు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్,అక్టోబర్ 19,మన సాక్షి:**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనగర్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 304, 305 పరిధిలో ఉన్న శాలివాహన నగర్, విష్ణు స్ప్లెండర్ అపార్ట్‌మెంట్‌లో ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ ప్రజల కోసం చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఆయన సేవలను కొనసాగించేందుకు, గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ను జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని గుర్తుచేస్తూ, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు స్ప్లెండర్ అపార్ట్‌మెంట్ వాసులు ధీరజ్, సురేంద్ర నాథ్, మురళి, అమరేష్, రోహిత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, జనార్ధన్, నవీన్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, రాజు, ప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జగిత్యాల, అక్టోబర్ 19,మన సాక్షి:**



చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకురాలు మాజీ ఉప సర్పంచ్ తమ్మడి అనిత శ్రీనివాస్ మాజీ వార్డ్ సభ్యులు కుక్కల స్వప్న శ్రీనివాస్ తో పాటు పలువురు బీఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కష్టపడాలని కష్టపడిన ప్రతి కార్యకర్త కు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**తుర్కపల్లి, అక్టోబర్ 19,మన సాక్షి :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ మాట్లాడుతూ మండలంలో 416 పనులను చేపట్టినట్లు కూలీల వేతనాలు 4,99,96,026 , మెటీరియల్ 36,55,168 మొత్తం 53651194 రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. ఉపాధి హామీలు చేసిన పనులు భూమి అభివృద్ధి, నీటి కుంటల నిర్మాణము, మట్టి రోడ్స్, వనమహోత్సవం, పండ్ల తోటలు, పశువుల పాకలు, సిసి రోడ్లు, స్మశాన వాటికలు నిర్మించినట్లు తెలిపారు. కొలతల్లో తేడాల వలన టీఏల ద్వారా 3000 రూపాయలు రికవరీ ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,అంబుల్స్ పర్సన్స్ వీరమల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, పసియుద్దీన్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పిఆర్ఏఈ చక్రధర్, ఎస్ఆర్పి గోవింద్ కాశన్న, ఏపీవో ఎర్ర నారాయణ, లింగంపల్లి నర్సయ్య, ఈసీ యశోద ,టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, సోషల్ ఆడిట్ బి ఆర్ పి లు, వి ఎస్ ఏ లు, మెట్స్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు..

# గుండెపోటుతో ఎంపిపి కుసుమ కుమారి మృతి

**రామసముద్రం,అక్టోబర్ 19,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా గుండెపోటుతో రామసముద్రం ఎంపీపీ కుసుమ కుమారి 70 ఆదివారం మృతి చెందారు.గత రెండు రోజుల క్రితం ఈమె అనారోగ్యం బాధపడుతూ బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం గుండె పోటు తో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన ఈమె తన బాధ్యతల పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారని,ఈమె మృతి పార్టీకి తీరని లోటని మదనపల్లె నియోజక వర్గ వైసిపి కన్వీనర్ నిసార్ అహ్మద్ ,మండల వైసిపి నేతలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా ఈమె దహణక్రియలు సోమవారం రామసముద్రంలో నిర్వహించనున్నట్లు మృతురాలి కుటుంబీకులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

**తుర్కపల్లి,అక్టోబర్ 19,మన సాక్షి:**



69 వ స్కూల్ గేమ్స్ వాలీబాల్ సెలక్షన్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని జూనియర్ కళాశాలలో ఈనెల 14 నుండి నిర్వహించారు. అండర్ 19 విభాగంలో తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు ఏ అంజలి ఇంటర్ సెకండియర్ సిఇసి ,సౌమ్య ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఈనెల 19,20 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరుగు వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు..

# కంపచెట్లు తొలగింపు గ్రామస్తుల ప్రశంసలు

**దేవరకొండ,అక్టోబర్ 19,మన సాక్షి :**




దేవరకొండ ప్రభుత్వ బాలుర కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తాటికోల్ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు గ్రామంలోని రోడ్లను శుభ్రం చేశారు.మొదటి 3 రోజుల శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను ముళ్ళ పొదలను తొలగించి రోడ్లను శుభ్రపరిచారు. దీంతో గ్రామంలో రాకపోకలు మెరుగుపడటమే కాకుండా పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. ఈ సేవా కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్. జయప్రకాష్ నారాయణ, వి. నరసింహ, అలాగే గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పబ్బు వెంకటేష్, ముత్యాలు, నరేష్, సైదులు, రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రతకు కృషి చేసిన వాలంటీర్లను, ప్రోగ్రాం ఆఫీసర్లను గ్రామ పెద్దలు, యువకులు అభినందించారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ చేసిన కృషిని వారు కొనియాడారు.

# ఆర్థిక సహాయం అందించిన ఎల్.ఎన్ రెడ్డి

**ఆమనగల్లు,అక్టోబర్ 18,మన సాక్షి:**



ఆదివారము కడ్తాల్ గ్రామంలో చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమంలో చిన్న గౌడ్ గాయపడ్డాడు గాయపడిన చిన్న గౌడ్ ని కడ్తాల్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి చిన్న గౌడ్ ఆరోగ్య యోగ క్షేమాలను తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

# పెంచన్,రైతుబంధు డబ్బుల కోసం తల్లిని చంపారు

**పోస్టుమార్టం రిపోర్టుతో బయట పడ్డ నిజాలు**

**చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి**

**ఆరుగురిపై కేసు నమోదు, నిందితుల రిమాండ్**



**అందోలు, అక్టోబర్ 19, మన సాక్షి:**

పెన్షన్, రైతుబంధు డబ్బుల కోసం కన్న తల్లినే కర్రలతో కొట్టగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మర్వెల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ లవకుమార్‌లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చాకలి బసమ్మ(80) ఈనెల 1న తమ ఇంటి ముందు ఉన్న అరుగు మీద పడుకొని కిందపడి అనారోగ్యానికి గురవడంతో ఈ నెల 3న చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 4న మద్యాహ్నం ఆమె మృతి చెందింది. దీంతో మృతురాలి కుమారుడు బశయ్య పిర్యాదు మేరకు వట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేశారు. పోస్టుమార్టం అనంతరం వృద్ధురాలి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**పోస్టుమార్టం రిపోర్టుతో బయటపడ్డ నిజాలు:**

మా అమ్మ ఇంటి ముందు ఉన్న అరుగుపై నుండి పడి చనిపోయిందని ఆమె మృతిపై ఎటువంటి అనుమానం లేదని కుమారులు అందరిని నమ్మబలికేలా రచించిన పథకం పోస్టుమార్టం రిపోర్టుతో బట్టబయలైంది. వృద్ధురాలికి చాతిలో మరియు ఇతర భాగాల్లో రక్తపు గాయాలై మరిణించినట్లు వచ్చిన పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా జోగిపేట సీఐ అనిల్‌కుమార్ మర్వెల్లి గ్రామానికి వెళ్లి పిర్యాదుదారుడిని విచారించగా తమ తల్లి పోషణ విషయంలో తరుచుగా గొడువలు జరుగుతుండడంతో పాటు రైతుబంధు, పించన్ డబ్బుల విషయంలో గత నెల సెప్టెంబర్ 30న ఇద్దరు కుమారులు చాకలి బసయ్య, చాకలి వెంకయ్యతో పాటు మనుమళ్లు చాకలి అంబయ్య, చాకలి నర్సింలు, చాకలి మోహన్, చాకలి రాజు అనే ఆరుగురు మద్యం మత్తులో వృద్ధురాలిని కర్రలతో కొట్టి చంపినట్లు నేరాన్ని అంగీకరించడంతో అరుగురిని అదుపులోకి తీసుకొని ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ అనీల్‌కుమార్ తెలిపారు.

## కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ అరెస్ట్

**నిజామాబాద్,అక్టోబర్ 19,మన సాక్షి:**



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యకేసులో నిందితుడు షేక్ రియాజ్ చివరకు పోలీసుల బారిన పడ్డాడు. నిజామాబాద్ సిక్స్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపూర్ ప్రాంతంలో రియాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆసిఫ్ అనే వ్యక్తిపై దాడి చేయడానికి రియాజ్ ప్రయత్నించగా, అక్కడి పోలీసు సిబ్బంది సమయానికి స్పందించి అతడిని అడ్డుకున్నారు. పెనుగులాటలో రియాజ్‌తోపాటు మరొకరికి గాయాలు కావడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రియాజ్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. గత 17న రాత్రి సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను రియాజ్ కత్తితో దాడిచేసి హత్యచేయడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న నగర పోలీసు కమిషనర్ పోతరాజు సాయి చైతన్య, నిందితుడి పట్టుకునే దిశగా ఎనిమిదికి పైగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాత్రిపగలు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి రియాజ్ రహస్యంగా తలదాచుకున్న ప్రాంతంపై పోలీసులు భారీ బలగాలతో ముట్టడి చేసినప్పటికీ, సమాచారం లీక్ కావడంతో అతను అప్పుడు తప్పించుకున్నాడు. ఆ తర్వాత డ్రోన్ల సాయంతో గాలింపు కొనసాగించగా, ఆదివారం రియాజ్‌ను పోలీసులు పట్టుకోవడంలో విజయం సాధించారు.

## ఘనంగా దసరా దీపావళి వేడుకలు



**రామసముద్రం,అక్టోబర్ 19,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ లో ఆదివారం డిఎస్పీ. మహేంద్ర, సీఐ. సత్యనారాయణ ఆధ్వర్యంలో దసరా దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ ను విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలు కట్టి పలురకాల పుష్పాలతో పోలీస్ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పోలీస్ స్టేషన్ లో పోలీస్ వాహనాలు ఆయుధాలకు అర్చకులు వేదమంత్రాలతో ఆయుధపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేంద్ర,సీఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బందిని అర్చకులు వేదమంత్రాలతో దీవించారు. ఈదసరా, దీపావళి వేడుకల్లో పాల్గొన్నవారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ మహేంద్ర సీఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**కేతేపల్లి,అక్టోబర్ 19,మన సాక్షి:**

కేతేపల్లి మండలం జాతీయ రహదారి 65 పై ఇనుపాముల గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని కేతేపల్లి ఎస్సై య. సతీష్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన పాశం రామ్ రెడ్డి (48) అను వ్యక్తి నకరికల్ నుంచి తన గ్రామమైన ఇనుపాముల వెళుతూ, నకరికల్ వై జంక్షన్ వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి విజయవాడ వైపు వెళుతున్న టవేరా వాహనం రామ్ రెడ్డికి ఢీకొట్టడంతో తలకు చేతులకు బలమైన రక్త గాయాలు తగిలి ఎడమ చేయి కుడికాలు విరిగినది చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తీసుకు వెళుండగా మార్గమధ్యంలో చనిపోయాడని ఆయన వివరించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## ఎంపిపి పార్టీవదేహానికి వైసీపీ నాయకుల నివాళులు

**రామసముద్రం అక్టోబర్ 19,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల ఎంపీపీ కుసుమకుమారి అకాల మరణ వార్త తెలుసుకొని వారి స్వగ్రామం రామసముద్రం నందు వారి పార్థవదేహాన్ని సందర్శించి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ,మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి ,మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి , మండల కన్వీనర్ కేశవ రెడ్డి, భాస్కర్ గౌడ్ జడ్పీటీసీ రామచంద్రారెడ్డి ,నియోజకవర్గం బిసి నాయకులు దొడ్డిపల్లె ఆనంద కొండూరు కృష్ణారెడ్డి , వైస్ ఎంపీపీ వెంకటరమణ రెడ్డి , రాష్ట బీసీ సెల్ అధ్యక్షుడు గెవన్న ,కేసీపల్లె ఈశ్వర్ రెడ్డి,రెడ్డెప్ప నాయుడు ,తిప్పరాజు మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్దార్ బాషా,మండల బీసీ సెల్ రెడ్డి వీరేగౌడ్ ,తిమ్మయ్య ,మస్తాన్,మండల యూత్ కన్వీనర్ బాలాజీ, రెడ్డెప్ప నాయుడు, రాధ రెడ్డి ,ప్రకాష్ , సుబ్బారెడ్డి ,ఉదయ శంకర్ రెడ్డి , కోటూరి ఈశ్వర్,మల్లికార్జున రెడ్డి ,జీకే చంద్ర,దర్శన్ గౌడ్ నియోజకవర్గం మాలమహా నాడు ఇంచార్జ్ అంబరీష్ ,శివ,కొమ్ము నారాయణస్వామి,విజయ రెడ్డి, మున్వర్ బాషా గొల్లపల్లె నాగరాజ, కుమార్,రమణ ,ఇమ్రాన్,ఉదయ్,షమీ,గంగాధర్, వైఎస్సార్సీపీ సర్పంచులు ,ఎంపీటీసీలునాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## దీపాలు వెలిగించి పండుగను జరుపుకోవాలి



**దేవరకొండ,అక్టోబర్ 19,మన సాక్షి :**

బ్రాహ్మణ సంఘం మాస వారి సమావేశం ఆదివారం స్థానిక కోదండ రామాలయంలో సంఘ అధ్యక్షులు కుర్మేటి రవిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశంలో అధ్యక్షులు కుర్మేటీ రవిప్రసాద్ శర్మ మాట్లాడుతూ దీపావళి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీపావళి చీకటి నుంచి వెలుగులను ఇస్తుంది..దీపావళి చీకటి నుంచి వెలుగులను ఇచ్చే పండుగ అని ప్రతి ఒక్కరూ దీపాలను వెలిగించి ఆ వెలుగుల మధ్య పండుగను జరుపుకోవాలని రవిప్రసాద్ శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ , ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ, మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ రావు, సభ్యులు చింతలపల్లి వెంకటేశ్వర శర్మ, గంపా ప్రవీణ్ కుమార్, సంబరాజు వెంకట్రావు గారు, నెమలి పురి వెంకట్, మీడియా హరహరి రావు, సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి యుటిఎస్ మండల మహిళా కార్యదర్శిగా రామసాని వనజ

**పెన్ పహాడ్, అక్టోబర్ 19,మన సాక్షి:**



పెన్ పహాడ్ మండల పిఆర్ టియు టి ఎస్ మహిళా కార్యదర్శిగా రామసాని వనజ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మరియు నా ఎన్నికకు సహకరించిన పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు సంద్యాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు కందుకూరి శివ శంకర్, నెమ్మని వెంకటేశ్వర్లు, తన్నీరు ప్రమీల, యరగాని లింగయ్య, మహమ్మద్ జమాల్ షరీఫ్, కొనుగంటి గవాస్కర్ రెడ్డి, రాచూరి కృష్ణయ్య, ఎర్రం శెట్టి రవీందర్ బాబు, కొచ్చర్ల ప్రభాకర్, బొమ్మిడి కృష్ణయ్య, అల్లాడి సత్యనారాయణ, సంద సైదిరెడ్డి, వేమూరి జానకిరామ్, వీరబోయిన నాగయ్య, ఎడవల్లి శ్రీధర్ రెడ్డి, పిన్నని నవీన్, బొజ్జ శోభన్ బాబు, మేడారపు శైలజ, బైరెడ్డి భద్రారెడ్డి, దార నాగయ్య, మన్నె రామిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలకు వైద్యానికి భరోసా

### ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**కంగ్టి, అక్టోబర్ 19, మన సాక్షి :**

సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదల వైద్యానికి భరోసా ఉందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉన్నారు. ఆదివారం కంగ్టి మండల పరిధిలో గాజులపాడ్ తోపా తాండకు చెందిన యోగవత్ రంజిత్ సింగ్ కి సీఎం సహాయ నిధి పథకం కింద ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 22 వేల, హైదరాబాద్లోని మలక్పేట్ నివాసి పంతుల రామయ్య రూ. 53 వేల ఆర్థిక సాయం చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని , ప్రజలకు అన్ని సందర్భాలలో నిలుస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిపి మాధవరావు పాటిల్, పండరి రామా గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్ బ్యాచ్ స్నేహితులు

### డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్,ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన వికాస్‌లకు ఘన సన్మానం



**గుర్రంపోడు, అక్టోబర్ 19, మన సాక్షి:**

స్థానికంగా ఇంటర్ సమయంలో కలిసి చదువుకున్న స్నేహితులు, తమలోనే ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిష్టాత్మక స్థానాలు పొందిన సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్, ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన వికాస్‌లను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీకాంత్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సేవలోకి రావడం నాకు గర్వకారణమైన విషయం. ఈ విజయానికి మా గురువులు, కుటుంబ సభ్యులు మాత్రమే కాదు నా స్నేహితుల ప్రోత్సాహం కూడా ప్రధాన కారణం. ఒకరికొకరం తోడుగా ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే అని మా ఇంటర్ బ్యాచ్ నిరూపించింది. యువత కష్టపడి శ్రమిస్తే తప్పకుండా ఫలితం ఉంటుంది" అని భావోద్వేగంగా తెలిపారు. అలాగే ఎక్సైజ్ ఎస్సై వికాస్ మాట్లాడుతూ,నా జీవితంలో ప్రత్యేకమైన రోజు. నా స్నేహితులందరిని కలుసుకొని పాత రోజులను గుర్తు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ కలిసి నన్ను సత్కరించిన మీ అందరికీ ధన్యవాదాలు. ఇకపై ప్రజలకు మరింత సేవ చేయడానికి నన్ను నేను అంకితం చేసుకుంటాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు తమ మధ్య నుంచి ప్రభుత్వ అధికారులుగా ఎదిగిన ఇద్దరిపై గర్వం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## సైకిల్ పై వెళ్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

**రామసముద్రం,అక్టోబర్ 19,మన సాక్షి:**



మదనపల్లె డిఎస్పి మహీంద్రా సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ కు సైకిల్ పై వెళ్ళాడు. మఫ్టీలో ప్రయాణించి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ ను ఆదివారం సాయంత్రం డిఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ వివరాలు. ప్రభుత్వం డిఎస్పీకి వాహనంతో పాటు సెక్యూరిటీగా సిబ్బందిని కూడా సమకూర్చింది. అలాంటి వాటిని డీఎస్పీ పక్కన పెట్టి సాధారణ వ్యక్తిల సైకిల్ పై నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. నేరాల నియంత్రణకు పోలీసులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట రూరల్ ,19 అక్టోబర్, మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోనిసోలిపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలిని, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ గార్ల ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ళ రమేష్, మాజీ వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు గోగిరెడ్డి వెంకటరెడ్డి, చెరుకు వెంకన్న, కందుల అశోక్ రెడ్డి, కుశలవ రెడ్డి, గొల్ల రమేష్, చందా గోపాల్, స్థానిక రైతులు బీరువాలు శేఖర్ రెడ్డి, ఉగ్గం మల్లికార్జున్, పల్స జానయ్య, సిసి యాదగిరి, సంఘం బంధం సభ్యులు,పల్స నాగమణి, కళావతి, లక్ష్మి, సునీత, భాగ్యమ్మ, హరీష్, మిద్దె కిరణ్,శ్రవణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలో బీజేపీ ప్యానెల్..!

## పోటీకి దింపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఒత్తిడి

**కరీంనగర్ అక్టోబర్ 19, మన సాక్షి:**



కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. రేపటి నుండి నామినేషన్ల పర్వం మొదలు కానుంది. నవంబర్ 1న ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్ తరపున ప్యానెల్ ను నిలబెట్టేందుకు ఆ పార్టీ సిద్ధం కావడంతో భారతీయ జనతా పార్టీ సైతం ప్యానల్ ను బరిలోకి దింపాలని ఆ పార్టీ శ్రేణుల నుండి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఆయ శ్రేణులు ఒత్తిడి తెస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య నేతలు ఈరోజు పార్టీ మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ నివాసంలో సమావేశమై అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ప్యానెల్ ను బరిలో దింపే అంశంపై సుధీర్ఘంగా చర్చించారు. గంగాడి క్రిష్ణారెడ్డి, బాస సత్యనారాయణతోపాటు మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్, కోమాల ఆంజనేయులు, ఓదెలు, బోయినిపల్లి ప్రవీణ్ రావు. కన్నె క్రిష్ణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో బీజేపీ పక్షాన ఇండిపెండెంట్ ప్యానెల్ ను బరిలో దించేతేనే బాగుంటుందనే అభిప్రాయాన్ని మెజారిటీ నేతలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో బండి సంజయ్ పట్ల అర్బన్ బ్యాంక్ ఓటర్లకు సానుకూలత ఉందని, ఎన్నికల్లో ప్యానెల్ గెలుపుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి ప్రజాప్రతినిధిగా చేపట్టిన పదవి కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మాత్రమే. అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంకు సహా పలు బ్యాంకులను నష్టాల సాకుతో మూసివేసేందుకు రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో బ్యాంకు ఛైర్మన్ గా ఉన్న డి.శంకర్ తో కలిసి డైరెక్టర్ బండి సంజయ్ అర్బన్ బ్యాంకును కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రుణాల రికవరీలో ముందంజలో నిలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా బ్యాంకు సేవలు కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. అర్హులైన వారందరికీ రుణాలు వచ్చేలా చేశారు. సంజయ్ డైరెక్టర్ గా ఉన్న సమయంలోనే అత్యధికంగా అర్బన్ బ్యాంకు సభ్యత్వం ఇప్పించారు. ప్రస్తుతం కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 9,600 మంది ఓటర్లున్నారు. వీరిలో అత్యధిక మంది ఓటర్ల బండి సంజయ్ పట్ల అభిమానం ఉన్నవారేనని అర్బన్ బ్యాంకు ఓటర్లు చెబుతున్నారు. అర్బన్ బ్యాంకు లో అవినీతి, అక్రమాలు తగ్గాలంటే బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలోకి దింపాలని కోరుతున్నారు. ఈ మేరకు బండి సంజయ్ కు, బీజేపీ నాయకులకు ఫోన్లు చేసి ఒత్తిళ్లు తెస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా బీజేపీ నాయకులు ఈరోజు సమావేశమై పోటీ చేసే అంశంపై చర్చించారు. బీజేపీ శ్రేణులు, అర్బన్ బ్యాంకు ఓటర్ల మనోభావాలను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీ పక్షాన ప్యానెల్ ను బరిలో దింపాలనే భావనను వారు వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. రేపు లేదా ఎల్లుండి ఈ విషయంపై తుది నిర్ణయం ప్రకటించే అవకాశాలున్నాయి.

# నాగర్ కర్నూల్ ఎస్పీకి ఎన్ హెచ్ ఆర్ సి నోటీసులు

## వెల్దండ సీఐ వ్యవహారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం

**వెల్దండ,అక్టోబర్ 19,మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఏబీవీపీ నేత హరిప్రసాద్ గౌడ్ ను సీఐ దేశ పూర్వకంగా అవమానించారని, శారీరకంగా వేధించారని, ఆరోపిస్తూ సుప్రీంకోర్టు అడ్వకేట్ జగన్ హెచ్ఆర్సి లో ఫిర్యాదు చేశారు. పెద్దాపూర్ గ్రామంలో ఫ్లెక్సీల వివాదం నేపథ్యంలో సీఐ ఇష్టానుసారంగా వ్యవహరించారని చెబుతూ దానికి సంబంధించిన మీడియాలో వచ్చిన వార్తలు, పేపర్ క్లిప్పింగ్ లను జతచేసిన , జగన్ ఫిర్యాదును పరిగణలోకి తీసుకున్న హెచ్ఆర్సి నాగర్ కర్నూల్ ఎస్పీకి నోటీసులు ఇచ్చింది. ఈ అంశంపై నాలుగు వారాల్లోన సమాధానం చెప్పాలని ఆదేశించింది

# ఢమాల్

## తొలి వన్డేలో తేలిపోయిన భారత్ నిరాశపరిచిన కోహ్లి, రోహిత్ ఆస్ట్రేలియా ఘనవిజయం



పెర్త్ : ఆస్ట్రేలియా పర్యటనను టీమ్ ఇండియా పేలవంగా ఆరంభించింది. బౌన్సీ పిచ్‌పై బ్యాటర్లు విఫలమవడంతో.. ఆదివారం తొలి వన్డేలో 7 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. వర్షం వల్ల 26 ఓవర్లకు కుదించిన పోరులో మొదట భారత్ 9 వికెట్లకు 136 పరుగులే చేయగలిగింది. రాహుల్ (38బీ 31 బంతుల్లో 2ఐ4, 2ఐ6) టాప్ స్కోరర్. అక్షర్ పటేల్ (31బీ 38 బంతుల్లో 3ఐ4) కూడా రాణించాడు. రోహిత్ శర్మ (8), కోహ్లి (0) విఫలమయ్యారు. వీరి ఆట 22 బంతులకు పరిమితమైంది. హేజిల్‌వుడ్ (2/20), ఒవెన్ (2/20), కునెమన్ (2/26), స్టార్క్ (1/22) టీమ్‌ఇండియాను దెబ్బతీశారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో కంగారూల లక్ష్యాన్ని 131 పరుగులకు సవరించారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్‌బీ 52 బంతుల్లో 2ఐ4, 3ఐ6), జోష్ ఫిలిప్ (37బీ 29 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగడంతో లక్ష్యాన్ని ఆసీస్.. 21.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్‌తో నితీశ్ వన్డే అరంగేట్రం చేశాడు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1–0 ఆధిక్యం సంపాదించింది. రెండో వన్డే గురువారం జరుగుతుంది.

తడబడ్డారిలా..: కొన్నిసార్లు మెరుగైన ప్రదర్శన చేసినా, విజయాలు సాధించినా.. బౌన్సీ పిచ్‌లపై ఆడడంలో బలహీనత టీమ్‌ఇండియాను ఇంకా విడిచి పోలేదు. పెర్త్‌లో బ్యాటుతో మన జట్టు తడబడింది. మబ్బుపట్టిన వాతావరణంలో ఆస్ట్రేలియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా.. భారత బ్యాటర్లు చెమటోడ్చారు. బౌన్సీ పిచ్‌పై కంగారూ పేసర్లను ఎదుర్కొనేందుకు కష్టపడ్డారు. పదే పదే వర్షం రావడం కూడా భారత్ లయను దెబ్బతీసింది. రాహుల్ నిలవకుంటే పరిస్థితి ఇంకా ఇబ్బందికరంగా ఉండేదే. అదనపు బౌన్స్‌ను సద్వినియోగం చేసుకున్న ఆసీస్ కొత్త బంతి బౌలర్లు హేజిల్‌వుడ్, స్టార్క్‌లు.. భారత స్టార్లు రోహిత్ (14 బంతుల్లో 8), కోహ్లి (8 బంతుల్లో 0)ను వెనక్కి పంపారు. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య గిల్ (10)తో కలిసి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన రోహిత్.. స్టార్క్ బౌలింగ్‌లో స్ట్రెయిట్ డ్రైవ్‌తో బౌండరీ సాధించాడు. కానీ అతడు ఎంతోసేపు నిలవలేదు. హేజిల్‌వుడ్ బంతి.. అతడి బ్యాటును ముద్దాడుతూ వెళ్లి రెండో స్లిప్‌లో రెన్‌షా చేతుల్లో పడింది. కోహ్లిది పాత సమస్యే. ఆఫ్‌స్టంప్ ఆవల స్టార్క్ బంతిని ఆడిన అతడు.. కనోలీ అందుకున్న చక్కని క్యాచ్‌కు నిష్క్రమించాడు. ఆస్ట్రేలియాలో కోహ్లికి ఇది తొలి వన్డే డక్. సాధికారికంగానే కనిపించిన గిల్.. ఎలిస్ బంతిని ఫ్లిక్ చేయబోయి వికెట్‌కీపర్ ఫిలిప్‌కు దొరికిపోవడంతో భారత్.. 9వ ఓవర్లో 25/3తో కష్టాల్లో పడింది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (11) కూడా నిలబడలేదు. పక్కటెముకల మీదికి హేజిల్‌వుడ్ వేసిన బౌన్సర్ అతడి గ్లోవ్స్‌ను తాకుతూ వెళ్లి ఫిలిప్ చేతికి చిక్కింది. 16 ఓవర్లకు స్కోరు 50/4. అప్పటికే ఇన్నింగ్స్‌ను కుదించారు. మళ్లీ వర్షం రావడంతో చివరగా ఇన్నింగ్స్‌ను 26 ఓవర్లకు తగ్గించారు. దీంతో రాహుల్, అక్షర్‌లకు ధాటిగా ఆడడం తప్ప మరో మార్గం లేకపోయింది. ఇద్దరూ చకచకా కొన్ని బౌండరీలు కొట్టడంతో అభిమానులకు ఉత్సాహం వచ్చింది. 39 పరుగులు జోడించాక అక్షర్ ఔటైనా.. దూకుడు కొనసాగించిన రాహుల్.. సుందర్ (10)తో కలిసి మరో భాగస్వామ్యాన్ని (31) నెలకొల్పాడు. షార్ట్ బౌలింగ్‌లో రాహుల్ వరుసగా రెండు సిక్స్‌లు కొట్టాడు. అయితే ఆఖర్లో సుందర్, రాహుల్, రాణా, అర్ష్‌దీప్ చకచకా వెనుదిరిగారు. ఆఖరి ఓవర్లో నితీశ్ కుమార్ రెడ్డి (19 నాటౌట్‌బీ 11 బంతుల్లో 2ఐ6) రెండు సిక్స్‌లు బాదడంతో టీమ్‌ఇండియా స్కోరు 130 దాటింది.

# విజయాన్ని వదిలేశారు

ఇండోర్ : సొంతగడ్డపై ఫేవరెట్లలో ఒకటిగా బరిలో దిగిన భారత్‌కు మహిళల వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ ఓటమి. ఆదివారం హర్మన్‌ప్రీత్‌సేన 4 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ చేతిలో పరాజయం పాలైంది. మొదట ఇంగ్లాండ్ 8 వికెట్లకు 288 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హెదర్ నైట్ (109బీ 91 బంతుల్లో 15ఐ4, 1ఐ6) సెంచరీతో మెరిసింది. అమీ జోన్స్ (56), నాట్ సీవర్ (38) కూడా రాణించారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ (4/51) ఆకట్టుకుంది. శ్రీ చరణి 2 వికెట్లు తీసింది. ఛేదనలో భారత్ 6 వికెట్లకు 284 పరుగులే చేయగలిగింది. స్మృతి మంధాన (88బీ 94 బంతుల్లో 8ఐ4), హర్మన్‌ప్రీత్ కౌర్ (70బీ 70 బంతుల్లో 10ఐ4), దీప్తి శర్మ (50బీ 57 బంతుల్లో 5ఐ4) శ్రమ వృథా అయింది. నాట్ సీవర్ (2/47), లిన్సీ స్మిత్ (1/40) ఇంగ్లాండ్ విజయంలో కీలకపాత్ర పోషించారు.

స్మృతి, హర్మన్ నిలిచినా..: ఒకవైపు సవాల్ విసిరే లక్ష్యం.. మరోవైపు 13 పరుగులకే తొలి వికెట్.. ఇలా మొదలైంది భారత్ ఇన్నింగ్స్. ఇంగ్లిష్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్మృతి మంధాన కూడా వేగంగా ఆడలేకపోయింది. హర్లీన్ డియోల్ (24బీ 31 బంతుల్లో 5ఐ4) కొన్ని బౌండరీలు కొట్టడంతో భారత్ స్కోరింగ్ రేటు మరీ పడిపోలేదు. హర్లీన్ వెనుదిరిగినా.. స్మృతి, హర్మన్ నిలిచారు. ఒత్తిడిని తట్టుకుంటూ.. స్కోరు పెంచారు. డీన్ వేసిన 24వ ఓవర్ తొలి బంతికే హర్మన్‌ప్రీత్ వెనుదిరగాల్సింది. అంపైర్ కూడా ఆమెను ఎల్బీగా ప్రకటించింది. కానీ సమీక్షలో నాటౌట్‌గా తేలింది. అప్పటికి ఆమె స్కోరు 39. తర్వాత 60 బంతుల్లో స్మృతి.. 54 బంతుల్లో హర్మన్ అర్ధసెంచరీలు అందుకున్నారు. 30 ఓవర్లకు 167/2తో భారత్ పటిష్టస్థితిలో నిలిచింది. అయితే హర్మన్‌ను నాట్ సీవర్ ఔట్ చేసి ఇంగ్లాండ్‌కు బ్రేక్ ఇచ్చింది. స్మృతి–హర్మన్ జంట మూడో వికెట్‌కు 125 పరుగులు జత చేసింది. వికెట్ పడినా.. భారత్ ఒత్తిడికి గురి కాలేదు. దీప్తి శర్మతో కలిసి స్మృతి ఇన్నింగ్స్‌ను నడిపించింది. సెంచరీ దిశగా సాగుతున్న స్మృతిని లిన్సీ స్మిత్ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. తర్వాత రిచా ఘోష్ (8)తో పాటు కుదురుకున్న దీప్తి వెనుదిరగడంతో భారత్ ఒత్తిడిలో పడిపోయింది. అమన్‌జ్యోత్ (18 నాటౌట్), స్నేహ్ రాణా (10 నాటౌట్) వేగంగా ఆడలేకపోయారు. చివరి ఓవర్లో గెలవాలంటే 14 పరుగులు అవసరమయ్యాయి. కానీ 5 బంతుల్లో 5 పరుగులే రావడంతో భారత్‌కు దారులు మూసుకుపోయాయి. చివరి బంతికి అమన్‌జ్యోత్ ఫోర్ కొట్టింది.

మెరిసిన నైట్: మొదట ఇంగ్లాండ్‌కు అమీ జోన్స్, టామీ బ్యూమాంట్ (22) శుభారంభం అందించారు. ఈ జంట ప్రమాదకరంగా మారుతున్న దశలో బ్యూమాంట్‌ను ఔట్ చేసిన దీప్తి.. భారత్‌కు తొలి వికెట్ అందించింది. తర్వాత అర్ధసెంచరీ చేసిన అమీ జోన్స్‌ను కూడా దీప్తినే పెవిలియన్ చేర్చింది. ఈ స్థితిలో హెదర్ నైట్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లింది. ఆమెకు కెప్టెన్ నాట్ సీవర్ నుంచి సహకారం అందింది. 54 బంతుల్లో అర్ధసెంచరీ చేసిన నైట్.. తర్వాత దూకుడు పెంచింది. ఆమె 86 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. ఇంగ్లాండ్ జోరు చూస్తే 300 అందుకోవడం ఖాయంగా కనిపించింది. కానీ ఆఖర్లో భారత బౌలర్లు చకచకా వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్‌ను కట్టడి చేశారు. 44.2 ఓవర్లకు 249/3తో ఉన్న ఇంగ్లిష్ జట్టు 39 పరుగుల తేడాతో 5 వికెట్లు చేజార్చుకుని మూడొందల్లోపు స్కోరుకే పరిమితమైంది.



ఇంగ్లాండ్ ఇన్నింగ్స్: బ్యూమాంట్ (బి) దీప్తి 22బీ అమీ జోన్స్ (సి) స్మృతి (బి) దీప్తి 56బీ హెదర్ నైట్ రనౌట్ 109బీ నాట్ సీవర్ (సి) హర్మన్‌ప్రీత్ (బి) శ్రీచరణి 38బీ సోఫియా డంక్లీ (సి) దీప్తి (బి) శ్రీచరణి 15బీ ఎమ్మా లాంబ్ (సి) స్మృతి (బి) దీప్తి 11బీ అలీస్ క్యాప్సీ (సి) హర్లీన్ (బి) దీప్తి 2బీ చార్లీ డీన్ నాటౌట్ 19బీ ఎకిల్‌స్టోన్ రనౌట్ 3బీ లిన్సీ స్మిత్ నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 13 మొత్తం: (50 ఓవర్లలో 8 వికెట్లకు) 288బీ వికెట్ల పతనం: 1–73, 2–98, 3–211, 4–249, 5–254, 6–257, 7–276, 8–280బీ బౌలింగ్: రేణుక 8–0–37–0బీ క్రాంతి గౌడ్ 8–0–46–0బీ స్నేహ్ రాణా 10–0–56–0బీ శ్రీచరణి 10–0–68–2బీ దీప్తి శర్మ 10–0–51–4బీ అమన్‌జ్యోత్ 4–0–26–0

భారత్ ఇన్నింగ్స్: ప్రతీక (సి) జోన్స్ (బి) బెల్ 6బీ స్మృతి (సి) క్యాప్సీ (బి) లిన్సీ స్మిత్ 88బీ హర్లీన్ ఎల్బీ (బి) చార్లీ డీన్ 24బీ హర్మన్‌ప్రీత్ (సి) లాంబ్ (బి) నాట్ సీవర్ 70బీ దీప్తి (సి) డంక్లీ (బి) ఎకిల్‌స్టోన్ 50బీ రిచా (సి) నైట్ (బి) నాట్ సీవర్ 8బీ అమన్‌జ్యోత్ నాటౌట్ 18బీ స్నేహ్ రాణా నాటౌట్ 10బీ ఎక్స్‌ట్రాలు 10 మొత్తం: (50 ఓవర్లలో 6 వికెట్లకు) 284బీ వికెట్ల పతనం: 1–13, 2–42, 3–167, 4–234, 5–256, 6–262బీ బౌలింగ్: లారెన్ బెల్ 9–0–52–1బీ లిన్సీ స్మిత్ 10–0–40–1బీ నాట్ సీవర్ 8–0–47–2బీ చార్లీ డీన్ 10–0–67–1బీ సోఫీ ఎకిల్‌స్టోన్ 10–0–58–1బీ అలీస్ క్యాప్సీ 3–0–20–0

# అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం !




తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ధి చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్ముకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్ధతి మారకుంటే అభివృద్ధి అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్ధతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్టాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు.

ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు.



# సాంస్కృతిక వారసత్వ చిహ్నం
# మన దీపావళి

## దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం

## ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం

తిరుమల: భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది.

దీపావళి నాడు లక్ష్మి పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వైర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత...

ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు.

దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మి పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాద్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా


Image credit: istockphoto.com/subodhsathe

# దీపావాళి అంటేనే దీపాలు వెలగించడం

**లక్ష్మీపూజలతో పాటు ..ఇంట్లో దీపాల వెలుగు**

విజయవాడ: దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మి దేవిని పూజించడంతో పాటు, లక్ష్మి పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు.

ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

## అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు

## మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



న్యూఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# ఆదినా మసీదుపై మరోమారు వివాదం

## యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం



కోల్‌కతా: భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్దా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్దాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు.

పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది.

# శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా


## 4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్

## మోసగాడి కోసం పోలీసుల ఆరా

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ.

అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన

బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.



# ఓటిటిలోకి ఓజి మూవీ
## 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల

'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ




# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా

ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్ధంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.




# సరదాగా సాగే ప్రేమకథ

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్.

ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ న్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం



# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.

# రశ్మిక మదన్న థామా..రెండున్నర గంటలు

బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూచ్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.





### జోరు
#### కొనసాగిస్తోన్న రష్మిక

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. దీక్షిత్ శెట్టి హీరో. భావోద్వేగాలతో నిండిన ఆహ్లాదకరమైన ప్రేమకథతో రూపొందిన ఈ చిత్రం నవంబరు 7న విడుదల కానుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో లవ్ ట్రాక్÷-ను ఎక్కించిన రష్మటిక సినిమాల్లో జోరు కొనసాగిస్తోంది.

# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా
### నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.